నమస్తే తెలంగాణ నిపుణ Guide to Excellence
www.nipuna.ntnews.com,
www.facebook.com/ntnipuna

**సుచేత సతీశ్**

కేరళకు చెందిన సుచేత సతీశ్ 140 భాషల్లో పాట పాడి గిన్నిస్ రికార్డు సృష్టించారని నిర్వాహకులు జనవరి 7న వెల్లడించారు. కాప్-28లో భాగంగా వాతావరణం పట్ల ప్రజలకు అవగాహన కల్పించేందుకు 2023, నవంబర్ 24న దుబాయిలోని ఇండియన్ కాన్సులేట్ ఆడిటోరియంలో 'కాన్సర్ట్ ఫర్ క్లైమేట్'ను నిర్వహించారు. 9 గంటల్లో 140 భాషల్లో పాట పాడి ఆమె ఈ ఘనత సాధించారు.

nipuna
Every Wednesday Free Supplement
07.
7 ఫిబ్రవరి 2024
పేజీలు 8

# సుదీర్ఘకాలం కొనసాగాలంటే ఉద్యమానికి ఉండాల్సిన మౌలిక లక్షణం?

1. **వృద్ధులకు సంబంధించిన వ్యాధులు, ఇతర అంశాలను అధ్యయనం చేసే శాస్త్రం?**
1) జెరియాట్రిక్స్ 2) జెరంటాలజీ
3) జెరియాఫిజిక్స్ 4) జెరియామెడిసిన్

2. **స్టేట్‌మెంట్స్**
ఎ. 1992లో ప్రారంభించిన వృద్ధుల కోసం సమగ్ర కార్యక్రమం ద్వారా వృద్ధాశ్రమాలు, మొబైల్ మెడికేర్ యూనిట్ల స్థాపన, వాటి నిర్వహణ కోసం ప్రభుత్వేతర సంస్థలు, పంచాయతీరాజ్ సంస్థలకు ప్రాజెక్ట్ వ్యయంలో 90 శాతం ఆర్థిక సహాయం అందిస్తారు
బి. 1998లో ప్రారంభించిన ఇందిరా గాంధీ జాతీయ వృద్ధాప్య పింఛన్ పథకంలో భాగంగా 80 సంవత్సరాల వయస్సు దాటిన వృద్ధులకు నెలకు రూ.1500 పింఛన్ అందిస్తున్నారు
**పై వాటిలో సరైనవి?**
1) ఎ సరైనది, బి తప్పు
2) ఎ తప్పు, బి సరైనది
3) ఎ, బి సరైనవి
4) ఎ, బి తప్పు

3. **ఐక్యరాజ్య సమితి అంచనా ప్రకారం భారతదేశ జనాభాలో వృద్ధుల శాతం 2016 నాటికి 8.9 శాతం ఉండగా 2050 నాటికి ఎంత శాతం ఉండవచ్చు?**
1) 20 2) 21 3) 22 4) 23

4. **వృద్ధాప్యంలో తల్లిదండ్రులు తమ సంతానం ఆదాయంపై ఆధారపడి జీవించే అవకాశాన్ని కల్పించిన చట్టం?**
1) తల్లిదండ్రుల పోషణ చట్టం- 1954
2) హిందూ దత్తత పోషణ చట్టం- 1955
3) హిందూ దత్తత, సంరక్షణ చట్టం- 1956
4) హిందూ తల్లిదండ్రుల సంరక్షణ చట్టం- 1957

5. **వృద్ధుల సంరక్షణకు సంబంధించి కేంద్ర ప్రభుత్వం రూపొందించిన చట్టాలను అమలు చేస్తూనే రాష్ట్ర ప్రభుత్వ స్థాయిలో కూడా వృద్ధుల సంక్షేమం కోసం 1996లో తల్లిదండ్రుల సంరక్షణ, ఆధారితుల బిల్లును ప్రవేశ పెట్టిన రాష్ట్రం?**
1) హిమాచల్‌ప్రదేశ్
2) అరుణాచల్‌ప్రదేశ్
3) మధ్యప్రదేశ్
4) ఆంధ్రప్రదేశ్

6. **వృద్ధుల సంక్షేమానికి సంబంధించిన రాజ్యాంగ నిబంధనను ఏ భాగంలో పేర్కొన్నారు?**
1) ప్రాథమిక హక్కులు
2) ప్రాథమిక విధులు
3) ఆదేశిక సూత్రాలు
4) రాష్ట్ర ప్రభుత్వం

7. **వృద్ధుల సంక్షేమానికి సంబంధించిన అంశాలను జతపర్చండి?**
ఎ. వృద్ధుల జాతీయ విధానం 1. 2014
బి. వయోశ్రీ యోజన 2. 2017
సి. సంకల్ప్ 3. 2011
డి. రక్షణ (తెలంగాణ) 4. 2013
1) ఎ-1, బి-1, సి-2, డి-2
2) ఎ-1, బి-2, సి-3, డి-3
3) ఎ-3, బి-2, సి-1, డి-1
4) ఎ-4, బి-3, సి-2, డి-1

8. **సీనియర్ సిటిజన్స్ సేవింగ్ స్కీమ్ 2004 నియమాల ప్రకారం సీనియర్ సిటిజన్ వారి బ్యాంక్ అకౌంట్‌లో ఎంత డబ్బు జమ చేసుకుంటే ఆదాయ పన్ను చట్టం 1961, సెక్షన్ 80(సి) ప్రకారం పన్ను మినహాయింపు పరిధి?**




1) రూ.3 లక్షలు
2) రూ.4 లక్షలు
3) రూ.5 లక్షలు
4) రూ.6 లక్షలు

9. **వృద్ధుల సమస్యల పరిష్కారం కోసం 2019లో తెలంగాణ ప్రభుత్వం ఏర్పాటు చేసిన టోల్ ఫ్రీ నంబర్ 14567ను డిపార్ట్‌మెంట్ ఆఫ్ సీనియర్ సిటిజన్స్, ఏ సంస్థ సంయుక్తంగా నిర్వహిస్తుంది?**
1) జయభారతి ట్రస్టుకు సంబంధించిన భారత్ వాహిని చారిటబుల్ ట్రస్ట్
2) టాటా ట్రస్టుకు చెందిన విజయ వాహిని చారిటబుల్ ఫౌండేషన్
3) రిలయన్స్ ట్రస్టుకు చెందిన విజయ వాహిని చారిటబుల్ ఫౌండేషన్
4) మహేంద్ర ట్రస్టుకు చెందిన సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ ఫౌండేషన్

10. **వృద్ధుల సంక్షేమానికి సంబంధం లేని అంశం?**
1) మాడ్రిడ్ ప్లాన్ ఆఫ్ యాక్షన్- 2002
2) షాంఘై ప్లాన్ ఆఫ్ యాక్షన్- 2002
3) మకావ్ అవుట్‌కమ్ డాక్యుమెంట్- 2007
4) బీజింగ్ ప్లాన్ ఆఫ్ యాక్షన్- 2009

11. **స్టేట్‌మెంట్స్**
ఎ. 2011 జనాభా లెక్కల ప్రకారం భారతదేశంలో ట్రాన్స్‌జెండర్స్ జనాభా 4.88 లక్షలు
బి. 2011 జనాభా లెక్కల ప్రకారం భారతదేశంలో ట్రాన్స్‌జెండర్స్ అక్షరాస్యత 73 శాతం
**సరైన సమాధానాన్ని గుర్తించండి?**
1) ఎ సరైనది, బి తప్పు
2) ఎ తప్పు, బి సరైనది
3) ఎ, బి సరైనవి
4) ఎ, బి తప్పు

12. **ట్రాన్స్‌జెండర్స్ కూడా భారతీయ సమాజంలో భాగమేనని 2014లో పేర్కొన్నది?**
1) కేంద్ర ప్రభుత్వం
2) సుప్రీంకోర్టు
3) అలహాబాద్ హైకోర్టు
4) జాతీయ మానవ హక్కుల కమిషన్

13. **ట్రాన్స్‌జెండర్స్ (హక్కుల రక్షణ) చట్టాన్ని రూపొందించిన సంవత్సరం?**
1) 2018 2) 2019
3) 2020 4) 2021

14. **ట్రాన్స్‌జెండర్స్ (హక్కుల రక్షణ) చట్టం ప్రకారం ఏర్పాటు చేసిన జాతీయ కౌన్సిల్ చైర్‌పర్సన్ కేంద్ర సామాజిక న్యాయం, సాధికారత మంత్రి కాగా వైస్ చైర్‌పర్సన్ ఎవరు?**
1) కేంద్ర సామాజిక న్యాయం, సాధికారత సహాయ మంత్రి
2) రాష్ట్ర ప్రభుత్వ స్థాయిలో సామాజిక న్యాయం, సాధికారత మంత్రి
3) కేంద్ర సంక్షేమ మంత్రి
4) రాష్ట్ర ప్రభుత్వ స్థాయిలో సంక్షేమ మంత్రి

15. **సాధారణంగా ప్రతి సామాజిక ఉద్యమం ఏ లక్ష్యంతో ప్రారంభమవుతుంది?**
1) సమాజ సమస్యల శాశ్వత పరిష్కారం
2) సమాజ వికాసం
3) సమాజ పరివర్తన/ మార్పు
4) సమాజ పురోగతి

16. **సామాజిక ఉద్యమ కార్యక్రమాలను సిద్ధాంతాల ఆధారంగా రూపొందించే దశను ఏమని పిలుస్తారు?**
1) ఉద్యమ సుస్థిర దశ
2) ఉద్యమ వ్యవస్థాపన దశ
3) ఉద్యమ పరిణతి దశ
4) ఉద్యమ కార్యాచరణ దశ

17. **ఒక సామాజిక ఉద్యమం సుదీర్ఘకాలం కొనసాగాలంటే ఉద్యమానికి ఉండాల్సిన మౌలిక లక్షణం?**
1) ఆర్థిక వనరులు
2) విద్యావంతుల సహకారం
3) సిద్ధాంతాలు
4) మహిళల చైతన్యం

18. **స్టేట్‌మెంట్స్**
ఎ. భారతదేశంలో 1920 దశకంలో జరిగిన రైతాంగ పోరాటాలను ఏఆర్ దేశాయ్ విస్తృత స్థాయిలో అధ్యయనం చేశాడు
బి. 1939లో గయలో జరిగిన అఖిల భారత కిసాన్ సభ దున్నే వాడిదే భూమి అనే నినాదాన్ని ప్రచారం చేసింది?
**పై వాటిలో సరైన సమాధానాన్ని గుర్తించండి?**
1) ఎ సరైనది, బి తప్పు
2) ఎ తప్పు, బి సరైనది
3) ఎ, బి సరైనవి
4) ఎ, బి తప్పు

19. **జతపర్చండి?**

| రైతాంగ ఉద్యమం | రాష్ట్రం |
|---|---|
| ఎ. బక్షాత్ ఉద్యమం | 1. మహారాష్ట్ర |
| బి. వార్లే రైతు ఉద్యమం | 2. బిహార్ |
| సి. తేభాగ ఉద్యమం | 3. బెంగాల్ |
| డి. రామోషీ రైతుల తిరుగుబాటు | 4. మద్రాస్ |

1) ఎ-1, బి-2, సి-3, డి-4
2) ఎ-4, బి-3, సి-4, డి-1
3) ఎ-2, బి-1, సి-3, డి-1
4) ఎ-4, బి-1, సి-1, డి-2

20. **1792లో మొదటిసారిగా మద్రాసులో**

## సోషియాలజీ

**రైత్వారీ పద్ధతిని ప్రవేశ పెట్టినవారు?**
1) థామస్ మన్రో
2) కెప్టెన్ రీడ్
3) లార్డ్ హార్డింజ్
4) లార్డ్ కారన్ వాలీస్

21. **కింది అంశాలు, సంవత్సరాలను జతపర్చండి?**
ఎ. నీలిమందు కమిషన్ 1. 1919
బి. చంపారన్ భూ చట్టం 2. 1918
సి. దక్కన్ వ్యవసాయదారుల సహాయక చట్టం 3. 1860
డి. ఖేడా రైతు ఉద్యమం 4. 1879
**పై వాటిలో సరైన సమాధానాన్ని గుర్తించండి?**
1) ఎ-4, బి-2, సి-3, డి-1
2) ఎ-1, బి-4, సి-2, డి-3
3) ఎ-1, బి-2, సి-3, డి-4
4) ఎ-3, బి-1, సి-4, డి-2

22. **20వ శతాబ్దంలో విప్లవ ధోరణిలో వాసుదేవ బల్వంత్ ఫాడ్కే నాయకత్వంలో జరిగిన రైతాంగ పోరాటం?**
1) మోప్లా రైతాంగ పోరాటం
2) దక్కన్ విప్లవ పోరాటం
3) రామోషీ రైతుల తిరుగుబాటు
4) మరాఠా మహా రైతాంగ సంగ్రామం

23. **కింది స్టేట్‌మెంట్స్ సరైనది?**
ఎ. హైదరాబాద్ సంస్థానంలోని మొత్తం భూముల్లో 30 శాతం సర్ఫ్-ఎ-ఖాస్ పేరుతో మార్క్ చేసిన భూములను నిజాం సొంత ఆస్తిగా పరిగణించేవారు
బి. తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట కాలంలో కమ్యూనిస్టు భావజాల వ్యాప్తి కోసం నర్సంపేట, కృష్ణాజిల్లా కంకిపాడులో రాజకీయ పాఠశాలలను ఏర్పాటు చేశారు
1) ఎ సరైనది, బి తప్పు
3) ఎ తప్పు, బి సరైనది
3) ఎ, బి తప్పు 4) ఎ, బి సరైనవి

24. **చైనాలో తప్ప ఆసియాలో ఎక్కడ కూడా తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటం లాంటి గొప్ప పోరాటం జరగలేదని పేర్కొన్న చరిత్రకారుడు?**
1) ఎడ్విన్ ఆర్నార్డ్
2) విల్‌ఫ్రెస్ క్యాండెల్ స్మిత్
3) హెరాల్డ్ గిల్డ్ 4) మలిన్ కోలెన్

25. **కేంద్ర క్యాబినెట్ నుంచి ఎవరిని తొలగించినప్పుడు ప్రభుత్వానికి వ్యతిరేకంగా దేశ వ్యాప్తంగా భారీ కిసాన్ ర్యాలీ జరిగింది?**
1) దేవీలాల్
2) వీపీ సింగ్
3) చరణ్ సింగ్
4) మొరార్జీ దేశాయ్

26. **అవధ్ పన్నుల రద్దు చట్టాన్ని బ్రిటిష్ ప్రభుత్వం రూపొందించే విధంగా కృషి చేసిన అవధ్ కిసాన్ సభను 1920లో స్థాపించింది ఎవరు?**
1) జవహర్‌లాల్ నెహ్రూ, బాబా రామచంద్ర
2) జవహర్‌లాల్ నెహ్రూ, బాబా హరిచంద్ర
3) మోతీలాల్ నెహ్రూ, బాబా మహానంద
4) మోతీలాల్ నెహ్రూ, కల్నల్ రాజాసింగ్

27. **బార్డోలీ సత్యాగ్రహం ప్రభావం వల్ల బ్రిటిష్ ప్రభుత్వం భూమి శిస్తు అంశాన్ని పరిశీలించడానికి ఏర్పాటు చేసిన కమిటీ?**
1) మాక్స్‌వెల్ బ్రూమ్‌ఫీల్డ్
2) మాక్స్‌వెల్ హెరాల్డ్ ఫీల్డ్
3) మాక్స్‌వెల్ హేర్‌కార్న్
4) మాక్స్‌వెల్ జులియట్

28. **కింది స్టేట్‌మెంట్స్‌లో సరైనవి?**
ఎ. భారత రైతు కేంద్రాన్ని 1933లో నిడుబ్రోలులో ఆచార్య ఎన్‌జీ రంగా స్థాపించాడు
బి. స్వామి సహజానంద సరస్వతి అధ్యక్షతన 1936లో లక్నోలో అఖిల భారత కిసాన్ సభను ఏర్పాటు చేశారు
1) ఎ సరైనది, బి తప్పు
2) ఎ తప్పు, బి సరైనది
3) ఎ, బి సరైనవి
4) ఎ, బి తప్పు

29. **స్వాతంత్ర్యానంతరం రైతాంగ ఉద్యమాలను జాతీయ స్థాయిలో కొనసాగించే లక్ష్యంతో 1978లో ప్రారంభమైన సంస్థ?**
1) భారతీయ కిసాన్ యూనియన్
2) భారతీయ మజ్దూర్ యూనియన్
3) అఖిల భారత కిసాన్ శక్తి సంఘటన్
4) అఖిల భారత మహారైతాంగ పోరాటం

30. **కింది స్టేట్‌మెంట్స్‌లో సరైనవి?**
ఎ. పత్తి రైతుల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా 1970 దశకంలో కర్ణాటక రాజ్య రైతు సంఘం పోరాటం చేసింది
బి. మహారాష్ట్రలో చెరకు రైతులకు గిట్టుబాటు ధరను కల్పించాలనే లక్ష్యంతో 1980 దశకంలో షేట్కారీ సంఘటన్ ఉద్యమం చేసింది
సి. నక్సలైట్ ఉద్యమం రైతాంగ ఉద్యమంగా 1967లో ఉత్తరాఖండ్‌లోని కొండ ప్రాంతాల్లో ప్రారంభమైంది
1) ఎ, బి సరైనవి, సి తప్పు
2) ఎ, బి తప్పు, సి సరైనది
3) ఎ, సి సరైనవి, బి తప్పు
4) ఎ, బి, సి సరైనవి

31. **స్టేట్‌మెంట్స్**
ఎ. వృద్ధుల అంతర్జాతీయ దినోత్సవం- అక్టోబర్ 1
బి. 2000ను కేంద్ర ప్రభుత్వం జాతీయ వృద్ధుల సంవత్సరంగా, 2022-23 మధ్య కాలాన్ని వృద్ధుల ఆరోగ్య దశాబ్దంగా ప్రకటించింది
**సరైన సమాధానాన్ని గుర్తించండి?**
1) ఎ సరైనది, బి తప్పు
2) ఎ తప్పు, బి సరైనది
3) ఎ, బి తప్పు
4) ఎ, బి సరైనవి

**సమాధానాలు**

| | | | |
|---|---|---|---|
| 1-2, | 2-1, | 3-2, | 4-3, |
| 5-1, | 6-3, | 7-3, | 8-3, |
| 9-2, | 10-4, | 11-1, | 12-2, |
| 13-2, | 14-2, | 15-3, | 16-2, |
| 17-3, | 18-3, | 19-3, | 20-2, |
| 21-4, | 22-3, | 23-3, | 24-2, |
| 25-3, | 26-1, | 27-1, | 28-3, |
| 29-1, | 30-1, | 31-4. | |

**నూతనకంటి వెంకట్**
పోటీ పరీక్షల నిపుణులు
ఆర్గనైజింగ్ సెక్రటరీ
గ్రూప్-1 అధికారుల సంఘం
9849186827

